1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152


Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 69 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 12 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 69 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Thursday 12 February 2026 PAGES : 8 PRICE : 3/-

## పాలనలో మార్పు రావాలి..
# పరిశుభ్రతపై దృష్టి పెట్టండి
## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ▶ మిగతా 2లో

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు: జగన్

**బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చిందని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ గణాంకాల నుంచి అవినీతి వరకు పలు అంశాలపై గణంకాలతో సహా విమర్శలు గుప్పించారు. పరిపాలనాదక్షుడిగా ▶ మిగతా 2లో

## మార్చి 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకొని మార్చి 17న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు తితిదే అధికారికంగా పేర్కొంది. ఉగాది, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ▶ మిగతా 2లో

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు..

**ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన**

**రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మందికి చేకూరనున్న లబ్ధి**

**మున్ముందు విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం..**

**కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు సచివాలయంలో ▶ మిగతా 2లో

## రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం: చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అధికారులు-ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై ▶ మిగతా 2లో

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు

**ఎంపీ కలిశెట్టి**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

ఆర్థిక వ్యవస్థ గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. జగన్ హయాంలో మున్సిపల్ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని పాలసీతో రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. "కేంద్రానికి లేఖ రాస్తానని జగన్ చెబుతున్నారు. ఆయన చిట్టా మొత్తం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది. భవిష్యత్తు తరాలకు సంపద కావాలంటే చంద్రబాబు అవసరమని పవన్ చెప్పారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు పట్టుకుంది. ఐదేళ్లలో ప్రజలకు ఏమీ లేకుండా చేసిన జగన్.. ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది. నకిలీ మద్యంతో జగన్ మహిళల తాళిబొట్లు తెంపారు. ఆయన ప్రెస్ మీట్ పెట్టుకోవచ్చు కానీ.. ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ పథకాలతో మహిళలకు కూటమి ప్రభుత్వం అగ్రస్థానం కల్పించింది. ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు ఇస్తున్నాం. ఎన్డీయే కూటమిపై ఆరోపణలు చేయడం జగన్ మానుకోవాలి" అని కలిశెట్టి అన్నారు.

## అరెరే.. ఉక్రెయిన్ మాట వినాల్సింది.. ఇప్పుడు తల పట్టుకుంటున్న ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 11)

దాదాపు ఏడు నెలల క్రితం అమెరికాకు ఓ అరుదైన సాంకేతికతను అందించేందుకు ఉక్రెయిన్ ముందుకొచ్చింది. కానీ, కీవ్ సామర్థ్యాన్ని సందేహించిన ట్రంప్ సర్కార్ 'ఆ.. మాకొద్దులే' అంటూ పెదవి విరిచింది. ఇప్పుడు ఆ తిరస్కరణే ఏకు మేకై కూర్చోవడంతో అగ్రరాజ్యం తల పట్టుకోవాల్సి వచ్చింది. చేసేదేం లేక.. ఇరాన్ చౌక డ్రోన్లకు విరుగుడు కోసం మళ్లీ ఉక్రెయిన్‌ను సంప్రదిస్తోంది..!

**స్వయంగా ట్రంప్‌తోనే చెప్పినా..**

ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతోన్న ఉద్రిక్తతల్లో ఇరాన్ షాహెద్ డ్రోన్లు అమెరికా , ఇజ్రాయెల్‌ను తిప్పలు పెడుతున్న సంగతి తెలిసిందే. అయితే, వీటిని తిప్పికొట్టే సాంకేతికతను ఉక్రెయిన్ ఎన్నడో అభివృద్ధి చేసింది. ఆ ఇంటర్‌సెప్టర్ డ్రోన్లను అమెరికాకు అందిస్తామంటూ కొన్ని నెలల కిందట ఉక్రెయిన్ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై తాజాగా యాక్సియోస్ సంచలన కథనం ప్రచురించింది. గతేడాది ఆగస్టులో వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో భేటీ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ఈ ప్రతిపాదనను ముందుంచారట. ఇరాన్ డ్రోన్ల వల్ల పశ్చిమాసియాలోనూ అమెరికా స్థావరాలకు పొంచి ఉన్న ముప్పు గురించి నాడు ఆయన అమెరికా అధ్యక్షుడికి వివరించినట్లు సమాచారం.ఆ తర్వాత ఈ సాంకేతికత గురించి అమెరికా దళాలకు కీవ్ వివరణాత్మక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చింది. ఇరాన్ డ్రోన్లను ఎదుర్కొనేందుకు తుర్కియే, ▶ మిగతా 2లో

## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

**ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం**

**గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి**

**లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ**

**గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 11)

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని ▶ మిగతా 2లో

## ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం... అయోధ్యలో అన్నదాన కేంద్రంపై ప్రభావం

**అమవా ఆలయంలోని రామ్ రసోయి అన్నదాన కేంద్రం తాత్కాలికంగా మూసివేత**

**వంట గ్యాస్ అందుబాటులో లేనందున కమ్యూనిటీ చికెన్ అందుబాటులో లేదని వెల్లడి**

**అన్నదాన కేంద్రం వద్ద నోటీసులు**




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

పశ్చిమాసియా దేశాల్లోని ఉద్రిక్తతల కారణంగా మన దేశంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్రభావం అయోధ్యను కూడా తాకింది. ఎల్పీజీ సిలిండర్ల ▶ మిగతా 2లో

## డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలి.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)

డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. వీటిని 'స్వయం' బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేస్తున్నట్లు వివరించారు. కలెక్టర్లతో నిర్వహించిన భేటీలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్' అంశంపై ఆయన మాట్లాడారు. డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమూల్ తరహాలో స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయాలని తెలిపారు. ▶ మిగతా 2లో

# ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 11)**

ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జవహర్ నగర్ లోని వైట్ హౌస్ వద్ద "అక్షరమే అండగా పరిష్కారమే ఎజెండాగా" ఏర్పాటు చేసిన మార్కాపురం మున్సిపాలిటీలోని 33,34,35 వార్డు సమస్యల చర్చ పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివి నారాయణరావు విచ్చేసి ప్రజల సమస్యలు సావధానంగా ఆలకించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలు ముఖ్యంగా పెన్షన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్లు తదితర అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కొన్నిచోట్ల వార్డుల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పెన్షన్లు మంజూరు సమస్యలు ఉన్నాయని త్వరలోనే వీటన్నిటికీ పరిష్కారం చూపుతామన్నారు. మార్కాపురం పట్టణంలోని చెరువు కట్టను ట్యాంక్ బండ్ చేయటానికి ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు ఇచ్చామని, త్వరలోనే అవి కార్యరూపం దాలుస్తాయని అన్నారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి త్రాగు, సాగునీరుకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. భవిష్యత్తులో మార్కాపురం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**న్యూ పేరెంట్స్‌కు క్విజ్ పోటీలు**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 11)**

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ మరియు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం గురువాజిపేట సెక్టార్ పరిధిలోలి లింగారెడ్డి పల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రం నందు లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, నూతన తల్లిదండ్రులకు లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉంటే ఆరోగ్యకరమైన కుటుంబాలు, ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన తల్లిదండ్రులకు లైంగిక, శిశు ఆరోగ్యంపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్ సిహెచ్ సరస్వతి, ఏఎన్ఎం టి శాంతమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పాలనలో మార్పు రావాలి..

## పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు.గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు: జగన్

బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు.

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయని జగన్ ఆరోపించారు. కాగ్ నివేదికను ఉదహరిస్తూ.. ప్రభుత్వం చూపిస్తున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని విమర్శించారు. "మేము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే చంద్రబాబు రెండేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారు" అని జగన్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో కోవిడ్ కష్టాల్లో కూడా ఎన్బీసీ (నెట్ బారోయింగ్ సీలింగ్ ) పరిమితిని దాటలేదని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే నెట్ బారోయింగ్ సీలింగ్ దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 3.31 లక్షల కోట్ల అప్పులు దాటేసిందని, జీఎస్‌డీపీలో అప్పుల శాతం 5.089కి పెరిగిందని గణాంకాలు వివరించారు.

రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం పడిపోవడానికి 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానమే కారణమని జగన్ విమర్శించారు. లిక్కర్ మాఫియా నుంచి భూములు కట్టబెట్టడం వరకు అన్నింటా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. విశాఖలో రూ. 5 వేల కోట్ల విలువైన భూములను చంద్రబాబు తన బంధువులకు కట్టబెట్టారని, రియల్ ఎస్టేట్ సంస్థలకు తక్కువ ధరకు భూములు ఇస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని, ఏడాదిలో కేవలం 8 రోజులు మాత్రమే కనీస నిల్వలు ఉన్నాయని ఎద్దేవా చేశారు.

16 రోజుల అసెంబ్లీ సమావేశాల వల్ల ప్రజలకు జరిగిన మేలు సున్నా అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోగా, గతంలో తాము ఇచ్చిన పథకాలను కూడా రద్దు చేశారని మండిపడ్డారు.

# ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు..

నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# అరెరే.. ఉక్రెయిన్ మాట వినాల్సింది.. ఇప్పుడు తల పట్టుకుంటున్న ట్రంప్

జోర్డాన్, పర్షియన్ గల్ఫ్ ప్రాంతాల్లో డ్రోన్ కాంబాట్ హబ్‌లను ఏర్పాటుచేస్తామని నాడు ఉక్రెయిన్ ప్రతిపాదించింది. జెలెన్‌స్కీతో సమావేశం సమయంలో దీనిపై తన బృందం పనిచేస్తుందని ట్రంప్ చెప్పారట. కానీ, ఆ తర్వాత వారి నుంచి ఏ స్పందన లేదని కీవ్ అధికారులు వెల్లడించారు. "బహుశా జెలెన్‌స్కీపై ఒకింత అనుమానంతో ఈ ఆఫర్‌ను తిరస్కరించి ఉంటారు. అయితే, ఇరాన్‌తో యుద్ధం విషయంలో మేం చేసిన వ్యూహాత్మక తప్పిదం ఏదైనా ఉందా అంటే.. అది ఉక్రెయిన్ సాంకేతికతను తీసుకోకపోవడమే" అని అమెరికా అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు యాక్సియోస్ తమ కథనంలో వెల్లడించింది. ఈ విషయంలో నాడు అమెరికా లెక్క తప్పడంతో ఇప్పుడు పశ్చిమాసియాలో భారీగా నష్టపోవాల్సి వస్తోందని రక్షణరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఆ ఇంటర్‌సెప్టర్ డ్రోన్ టెక్నాలజీ కోసం గతవారం అమెరికా అధికారికంగా ఉక్రెయిన్‌ను సంప్రదించినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది. ఇటీవల జెలెన్‌స్కీ కూడా దీనిపై స్పందిస్తూ.. అగ్రరాజ్యం కోరితే ఆ సాంకేతికతను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

**రష్యా దెబ్బకు కీవ్ ఐడియా..**

ఇరాన్ ప్రస్తుతం వినియోగిస్తోన్న షాహెద్ డ్రోన్లకు సంబంధించిన విడి భాగాలను రష్యా ఇప్పటికే కొనుగోలు చేసింది. వాటిని తమ దేశంలో అసెంబుల్ చేసి గెరాన్-2 పేరుతో ఉక్రెయిన్‌పై ప్రయోగిస్తోంది. దీంతో వీటిని అడ్డుకోవడం కోసం కీవ్ సొంతంగా ఈ ఇంటర్‌సెప్టర్‌లను అభివృద్ధి చేసింది. సెన్సర్లు, ఇతర ఎయిర్ డిఫెన్స్ టూల్స్‌తో అనుసంధానించి డిజైన్ చేసింది. దీనికి వార్ హెడ్ తగిలించి ప్రయోగించవచ్చు. చిన్న బ్యాగులో పెట్టి తీసుకెళ్లే సౌలభ్యముంది. వీటికి నైట్ విజన్ పరికరాలను కూడా అమర్చడంతో రాత్రిళ్లు సైతం దూసుకొచ్చే డ్రోన్లను అడ్డుకుంటున్నాయి.

**ఏంటీ షాహెద్ డ్రోన్లు..**

షాహెద్-136 వన్‌వే అటాక్ డ్రోన్లు. ఇవి చిన్న క్రూయిజ్ మిస్సైళ్లలా పనిచేస్తాయి. లక్ష్యాన్ని చేరుకున్న వెంటనే పేలిపోతాయి. కాబట్టి వీటిని ఆత్మాహుతి డ్రోన్లుగా పోలుస్తారు. ఒక్కో దాని తయారీకి అయ్యే ఖర్చు సుమారు 20 వేల డాలర్లు (రూ.16 లక్షలు). ఈ డ్రోన్లను అడ్డుకునేందుకు అమెరికా పేట్రియాట్ వంటి ఖరీదైన క్షిపణులను వినియోగించాల్సి వస్తోంది. వీటి ధర రూ.కోట్లల్లో ఉండటంతో ఖర్చు తడిసిమోపెడవుతోంది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే ఖరీదైన మిస్సైళ్ల నిల్వలు త్వరగా ఖాళీ కావచ్చని నిపుణులు హెచ్చరిస్తోన్న వేళ.. ఉక్రెయిన్ సాంకేతికత అమెరికా రక్షణ వ్యవస్థపై కాస్త భారం తగ్గించే అవకాశం ఉంది.

# ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం... అయోధ్యలో అన్నదాన కేంద్రంపై ప్రభావం

కొరత కారణంగా అయోధ్య, రాంనగరి అమవా ఆలయంలోని రామ్ రసోయి అన్నదాన కేంద్రంను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. ఈ మేరకు అన్నదాన కేంద్రం వద్ద నోటీసులు అంటించారు.ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేనందున కమ్యూనిటీ కిచెన్ అందుబాటులో లేదని అక్కడకు వచ్చిన భక్తులు చెబుతున్నారు. దైవ దర్శనం కోసం వచ్చానని, ఆ తర్వాత రామ్ రసోయిలో అన్నదానం చేస్తారని తెలిసి వచ్చానని కానీ వంట గ్యాస్ కొరత కారణంగా భోజనం తయారు చేయడం లేదని ఒక భక్తుడు తెలిపాడు. ఈ సమస్య తలెత్తిందని ఆలయ అధికారులు తెలిపారు. నిన్న మధ్యాహ్నం రెండు గంటల నుంచి వంట గ్యాస్ సమస్య ఉందని తెలిసిందని అన్నారు. అయితే ఈరోజు రామ్ రసోయి యథావిధిగా పని చేస్తుందని చెప్పడం గమనార్హం.

వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా బెంగళూరు, ముంబై, ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడుతున్న విషయం తెలిసిందే. ఎల్పీజీ కొరత వల్ల ఢిల్లీ హైకోర్టులోని క్యాంటీన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలి.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం

"డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు స్వయం పేరిట బ్రాండింగ్.. లోగో ఏర్పాటు చేశాం. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ తరహాలో బ్రాండింగ్‌కు కృషి చేయాలి. అమూల్ తరహాలోనే సహకార విధానంలో మార్కెటింగ్ జరగాలి. డ్వాక్రా మహిళలు రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారు. వారికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి" అని తెలిపారు.

# రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం: చంద్రబాబు

సీఎం కార్యాచరణ ప్రకటించారు."గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలి" "ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూఅప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం" అని తెలిపారు.


# ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

స్పష్టం చేశారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

# మార్చి 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఈ కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. 16న ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు రద్దు చేసింది. మార్చి 19న ఉగాది సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.



# నేడు జరగబోయే కౌన్సిలింగ్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 11)**

గురువారం ఉదయం 10.30 గంటలకు స్థానిక పురపాలక కార్యాలయంలోని సభా భవనం నందు జరగబోవు కౌన్సిల్ సమావేశం కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులోని కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, వైస్ చైర్మన్లు అశీదరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మున్సిపాల్టీని అభివృద్ధి చేయడంలో తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు తమకు పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్సీ డిసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పలువురు నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. కావున గురువారం జరగబోయే సమావేశంలో అందరూ పాల్గొని కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# బయటి వారికి డొనేషన్లు చెల్లించవద్దు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)**

ప్రకాశం జిల్లా దేవదాయ శాఖ సహాయ కమీషనర్ ఆదేశాల మేరకు నగరంలోని సీతారామపురంలో గల శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానము నందు శ్రీరామనవమి ఉత్సవములకు అవసరమైన చందాలు బయట సంస్థలకు కానీ, వ్యక్తులకు గానీ ఎటువంటి డో నేషన్లు చెల్లించరాదని దేవస్థాన ఈఓ రావెళ్ళ శివశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. అట్టి చెల్లింపునకు దేవస్థానం వారికి ఎటువంటి సంబంధం లేదన్నారు. కనుక ఈ దేవస్థానమునకు డో నేషన్లు ఇచ్చే దాతలు సీతారామ దేవస్థానము నందు చెల్లించి తగు రశీదు పొందాలని ఆయన తెలిపారు.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

12.03.26 గురువారం


# కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, జనసేన మాటల యుద్ధం


## సభ వాకౌట్ చేసిన జనసేన సభ్యులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

ఒంగోలు కౌన్సిల్ సమావేశంలో అధికార టిడిపి, మిత్రపక్ష జనసేన కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్క్‌కు శ్రీకృష్ణదేవరాయల పార్కుగా నామకరణం చేయాలనే ప్రతిపాదన కౌన్సిల్లో చర్చకు వచ్చింది. ఆ అంశం తీవ్ర దుమారం రేపింది. అంశాన్ని వాయిదా వేయాలని టిడిపి కార్పోరేటర్లు డిమాండ్ చేయగా జనసేన కార్పొరేటర్లు దానిని ఖండించారు. ఈ క్రమంలో టీడీపీ, జనసేన కార్పొరేటర్లు మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. జనసేన కార్పొరేటర్ల విన్నపాన్ని పరిగణలోకి తీసుకోపోవడంతో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ ఆవేశానికి గుర్రై మైక్‌ను విసిరేశారు. అధికార తెలుగుదేశం పార్టీ తీరును నిరసిస్తూ జనసేన సభ్యులు సభ వాకౌట్ చేస్తూ బయటికి వెళ్లిపోయారు. దీంతో గత కొంత కాలంగా ఒంగోలు కూటమి లో కుంపట్లు పెరుగుతున్నాయని ప్రజల్లో తీవ్ర చర్చ సాగుతోంది. మరి దానికి పుల్‌స్టాప్ పెడతారో లేదో వేచి చూడాలి మరి...!







# సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి

## కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 11)

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లను అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆయా జిల్లాల్లోని కలెక్టర్లతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కాపురంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులతో పాటు, వివిధ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి సీఎం పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి ప్రోత్సాహం ఇచ్చేలా ఇండియా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవస్థను తీసుకొస్తున్నామన్నారు. 2047 స్వర్ణాంధ్ర

4

# ఆహార భద్రత అధికారి పేరుతో అక్రమ వసూళ్ళు

- లైసెన్స్ లేకపోతే భారి జరిమాన - లంచం ఇవ్వకపోతే తనిఖీలు చేపిస్తాం

నష్టపోయిన రెస్టారెంట్ నిర్వహకుడు

ఆహార భద్రతాధికారే స్వయంగా రెస్టారెంట్ నిర్వహకుడితో కలిసి స్టేషన్‌లో ఫిర్యాదు









(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 11)

పొదిలి పట్టణంలోని ఒక రెస్టారెంట్ నిర్వహకుడి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మీ రెస్టారెంట్ కు లైసెన్స్ లేదని ప్రస్తుతం మీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇంక కొద్దిసేపట్లో మీ రెస్టారెంట్ తనిఖి నిర్వహింబొతున్నామని సమాచారం ఇచ్చి రెస్టారెంట్ తనిఖి చేయకుండా ఉండాలంటే అత్యవసరంగా 60 వేలు ఫోన్ పే కొట్టాలని బెదిరించాడు. దీంతో భయానికి గురైన భాదితుడు తన వద్ద అంత డబ్బులేదని రూ.6 వేలు ఫోన్ పే చేశాడు. ఆకస్మికంగా రెస్టారెంట్ తనిఖీకి వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారికి విషయం తెలియజేయడంతో బాధితుడిని తీసుకెళ్ళి స్వయంగా పొలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫుడ్ సేఫ్టీ సేఫ్టి అధికారులు ఎప్పుడు డబ్బులు అడగరని, నియమనిబంధనల ప్రకారం చలాన కట్టి లైసెన్స్ తీసుకొవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారి పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి అక్రమ వసూళ్ళకు పాల్పడే సమాచారం తమకు అందించాలని ఆయన కొరారు. మీ దగ్గర ఎటువంటి సమాచారం ఉన్న 08592233213 నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. రెస్టారెంట్ నిర్వహకుడికి 6301919798 నుండి కాల్ చేసి 9493893913 నెంబర్‌కు ఫోన్ పే చెపించుకున్నారని తెలిపారు.

# వేటపాలెం ఎస్ఐపై హైకోర్టు ఆదేశాలు

## ఫిర్యాదు పై చర్యల వివరాలు సమర్పించాలని బాపట్ల ఎస్పీకి ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 11)

వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ పి జనార్ధన్ పై వచ్చిన ఫిర్యాదు విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వేటపాలెం మండలం రామన్నపేట, బాపయ్య నగర్‌కు చెందిన పింజల భారతి మరియు ఆమె భర్త పింజల వీర నాగేశ్వరరావు దాఖలు చేసిన రిట్ పిటిషన్ 6371/2026 పై విచారణ జరిపిన హైకోర్టు, పిటిషనర్లు సమర్పించిన ఫిర్యాదుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను కోర్టుకు సమర్పించాలని బాపట్ల జిల్లా ఎస్పీని ఆదేశించింది. పిటిషనర్ల వాదన ప్రకారం వారు 26 ఫిబ్రవరి 2026న వేటపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి జనార్ధన్ పై ఫిర్యాదు సమర్పించినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దీనిపై న్యాయం కోరుతూ వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన

4



# వేగం పెంచండి

## పలు ప్రాజెక్టులకు భూసేకరణపై జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 11)

రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండోసోల్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి సమీక్షించారు. (తరువాయి 4లో...)





# నవ వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 11)

మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటక సుబ్బారెడ్డి కుమార్తె నాగ సింధూర రెడ్డి వివాహ మహోత్సవం సందర్భంగా గురువారం వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నవ వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గొట్టిపాటి సూరి, పరమేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొని నాగ సింధూరరెడ్డికి ఆశీర్వచనాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 11)

బుధవారం తెల్లవారుజామున నెల్లూరు మార్గంలో జాతీయ రహదారి పై చాగల్లు గ్రామ సమీపంలో చౌదరి హోటల్ ఎదురుగా ముందు వెళ్తున్న తమిళనాడు లారీని ఓవర్ టేక్ చేయబోయి రాజస్థాన్‌కి చెందిన కంటైనర్ ఢీ కొట్టింది. కంటైనర్‌లో ముగ్గురు వ్యక్తులు ఉండగా డ్రైవర్ పక్కనే కూర్చున్న బాన్సీలాల్‌కి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ సందీప్ మరో వ్యక్తి సందీప్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. ముగ్గురిని హైవే అంబులెన్స్‌లో కావలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం బాన్సీలాల్‌ని నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. మృతదేహాన్ని కావలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేటి నుండి మూడు నెలల పాటు హెచ్‌పిపి వ్యాక్సిన్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 11)

గురువారం నుండి మూడు నెలల పాటు ఉప్పలపాడు పిహెచ్‌సి నందు మండలంలో 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరముల లోపు ఆడపిల్లలను వాళ్ల తల్లిదండ్రులు ఉప్పలపాడు తీసుకొని వచ్చి హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించాల్సిందిగా ఉప్పలపాడు వైద్యాధికారి డాక్టర్ ఎం సుగుణ కుమార్, పొదిలి యూపిహెచ్‌సి డాక్టర్ పి శరత్ చంద్రల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున మండలంలోని 14 నుండి 15 సంవత్సరాల లోపు ఆడపిల్లలను వ్యాక్సిన్ వినియోగించుకోవాలని కోరారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఉప్పలపాడు పిహెచ్‌సికి తీసుకొని రావాల్సిందిగా సూచించారు. తదుపరి సమాచారం, వ్యాక్సిన్ కావలసిన వాళ్లు మీ సచివాలయం పరిధిలో ఉన్న ఏఎన్ఎం, ఆశా, విలేజ్ హెల్త్ క్లినికల్ నందు వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ల పరిరక్షణలో జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు, ఉండవన్నారు.

# కావూరి రాజకీయ జీవితం ప్రజాసేవకు అంకితం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 11)

"మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మృతిపట్ల ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, కావూరి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.తెలుగు రాష్ట్రాల్లో కీలక రాజకీయ నాయకుడిగా కావూరి పేరు ప్రఖ్యాతులు పొందారని, రాజకీయ ప్రస్తానం ఆసాంతం ప్రజాసేవే లక్ష్యంగా సాగిందన్నారు. చివరి శ్వాశ కూడా ప్రజాసేవకే అంకితమైందని, ఐదుసార్లు ఎంపీగా గెలిచిన కావూరి, యూపీయే ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ కేబినెట్ లో కేంద్ర జౌళీశాఖ మంత్రిగా పనిచేశారని,ఆ సమయంలో కావూరి భారత జౌళి పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేశారన్నారు. తన రాజకీయ జీవితంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికే ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారని, పారదర్శకమైన ప్రజాసేవతో తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిరంగా నిలిచారని,ఏలూరు పార్లమెంట్ స్థానం నుంచి రెండుసార్లు, మచిలీపట్నం పార్లమెంట్ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన కావూరి, తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు నిత్యం శ్రమించారని చీఫ్ విప్ జీవీ ఒక ప్రకటనలో కొనియాడారు.



# వేగం పెంచండి

### పలు ప్రాజెక్టులకు భూసేకరణపై జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం

కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమ వంశీతో కలిసి సంబంధిత అధికారులతో బుధవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో ఆమె చర్చించారు. భూ సేకరణలో పురోగతి, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. వీటిని సత్వరం పూర్తిచేసేలా చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నాగిరెడ్డి, నాసరయ్య, ఇండోసోల్ కంపెనీ ప్రతినిధులు ఐవి రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి, పోర్టు, మ్యారీటైం బోర్డు అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి

విజన్ లో భాగంగా 10 సూత్రాల అమలు విధానాన్ని తీసుకొచ్చామన్నారు. ఈనెల 13వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత అమలు చేస్తున్నట్లు కేంద్ర నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో పి.ప్రభాకర్, డి ఎం హెచ్ ఓ వాణిశ్రీ, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్, ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి పద్మావతి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, జిల్లా ఇన్చార్జి ఉద్యాన శాఖ అధికారి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వేటపాలెం ఎస్ఐపై హైకోర్టు ఆదేశాలు

గౌరవ న్యాయస్థానం, పిటిషనర్లు చేసిన ఫిర్యాదుపై పోలీసు శాఖ ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలతో కూడిన సంబంధిత రికార్డులను సమర్పించాలని బాపట్ల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను ఆదేశించింది. అలాగే ఈ కేసుకు సంబంధించి వేటపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కోర్టు ముందు హాజరు కావాలని కూడా సూచించింది. పోలీసు అధికారుల చర్యలు, ఫిర్యాదు పై తీసుకున్న నిర్ణయాలపై కోర్టు సమగ్రంగా పరిశీలించనుంది. ఈ కేసులో తదుపరి విచారణను మార్చి 23, 2026కు హైకోర్టు వాయిదా వేసింది. రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన చిరు వివాదంలో స్థానిక అధికార పార్టీకి చెందిన నేతలు జోక్యంతో సివిల్ వివాదంలో జోక్యం చేసుకున్న పోలీసులు బాధితులను అసభ్యకరంగా దూషించటం, దాడి చేయడం, అక్రమ కేసులు నమోదు చేస్తామని వేధింపులకు గురి చేయడం, అక్రమ వసూళ్లకు పాల్పడడం లాంటి అనైతిక చర్యలు వలన రాజకీయ నేతల అవసరాలకు అనుగుణంగా పనిచేసే చట్టాన్ని సమాధి చేస్తే ఎలాంటి పరిణామాలను అధికారులు ఎదుర్కోవాల్సి వస్తుందో ఈ కేసు స్పష్టం చేస్తోంది. చేనేత కుటుంబం పై పోలీసులు దాడి చేసిన సీసీటీవీ ఫుటేజీ వైరల్ కావడంతో ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పిటిషనర్లు న్యాయపరమైన ప్రక్రియపై విశ్వాసం వ్యక్తం చేస్తూ తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కందులు, శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 11)

మండలం నందు ఎపి మార్క్‌ఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర పై కందులు, శనగల కొనుగోలు కేంద్రాన్ని జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు గత ప్రభుత్వం కన్న మిన్నగా కింటాకు రూ.450లు పెంచి దళారి వ్యవస్థను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాలను ఉద్దేశించి తేమ శాతం మొదలగు వాటిని ప్రామాణికంగా తీసుకొని ప్రతి రైతు పండించిన పంటను నష్ట పోకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ అవశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు సహకార సొసైటీ చైర్మన్, మండల జనసేన నాయకులు వెలుగు క్రాంతి కుమార్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహారావు, టీడీపీ తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, టీడీపీ పార్లమెంట్ ఉప అధ్యక్షులు కంచర్ల కాశయ్య, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గోపినాథ్ చౌదరి, మేకల వెంకట్, ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీను, జనసేన వీర మహిళలు సూరే సువర్ణ, యుద్ధం కృష్ణవేణి, జనసేన నాయకులు బట్టగిరి మురళీధర్ రెడ్డి, సున్నం కోటేశ్వరరావు, గుర్రపుశాల మహేష్, సుమంత్, మండల అగ్రికల్చర్ అధికారులు, సహకార సొసైటీ కార్యదర్శి, వారి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ఇంటూరి దంపతులకు

# పెళ్లిరోజు శుభాకాంక్షల వెల్లువ



## దివ్యాంగుల పాఠశాల, అన్నక్యాంటీన్‌లో వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 11)**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే స్వగ్రామం బడేవారిపాలెంలో ఎమ్మెల్యే దంపతులను టిడిపి నేతలు, కార్యకర్తలు కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, దేవుడు ఆశీస్సులతో ఆ యజ్ఞాన్ని భవిష్యత్తులోనూ నిరాటంకంగా కొనసాగించాలని నేతలు ఆకాంక్షించారు.

అన్న క్యాంటీన్ లో.... ఎమ్మెల్యే పెళ్లిరోజును పురస్కరించుకుని, కందుకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో... అన్న క్యాంటీన్ లో ఈ సాయంత్రం కేక్ కట్ చేసి, పేదలకు ఉచితంగా ఆహారం అందించారు.

దివ్యాంగుల పాఠశాలలో... కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో గల స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో, టీం ఐఎన్ఆర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నేతలు షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీను, కల్లూరి శైలజ, అశ్విని, లక్ష్మి, పార్వతి, కుమారి, సవిడిబోయిన కృష్ణ, ముప్పవరపు వేణు, చుంచు వేణు, శ్రీను, నాదెండ్ల మధు, గుమ్మా శివ, మనోహర్, శ్రావణ్, సూర్యనారాయణ, అన్న క్యాంటీన్ సభ్యులు కాకుమాని ప్రవీణ్, ఆర్యవైశ్య సంఘం మండల కన్వీనర్ మురారిశెట్టి సుధీర్, ఆర్యవైశ్య మీడియా ఛైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య నాయకులు తాతా లక్ష్మీనారాయణ, కోట కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు, ఇస్కాల మధు, పబ్బిశెట్టి వరదరాజ, రవ్వా శ్రీనివాసులు, మద్దాలి బాలాజీ, మురారి శెట్టి వెంకటేష్, బాలాజీ, శికాకొల్లు కృష్ణమోహన్, మద్ది ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.








# కార్పొరేషన్ పరిధిలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన 20 నెలలలో ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లో 117.32 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలియజేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం నందు జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఇప్పటికే అన్ని డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కువ శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీటి విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ - 2 పనులు పూర్తయిన వెంటనే ప్రతిరోజు త్రాగునీరు ఇచ్చే కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. దోమల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజా సంక్షేమమే లక్ష్యంతో ముందుకు నడుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామని తెలిపిన ఆయన నష్టపోయిన వ్యాపారులకు టిడిఆర్ బాండ్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి డివిజన్ నందు కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు.

# పల్నాడు జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

### జిల్లా ఇన్చార్జి మంత్రి సహా ఏడుగురు ఎమ్మెల్యేలు హాజరు




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 11)**

పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఎస్పీ బి కృష్ణారావులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణ, జిల్లా సమగ్ర అభివృద్ధి, నియోజకవర్గాల వారీగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సీఎం సమీక్షించారు. ప్రధానంగా పల్నాడు జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సంయుక్తంగా పనిచేసే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఎమ్మెల్యేలు పనితీరును మరింత మెరుగుపరుచుకుని ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సీఎం చంద్రబాబుకు జీవి ఆంజనేయులు వివరించారు. సీఎం సమీక్ష అనంతరం జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని, జిల్లా అభివృద్ధికి సీఎం సహకారాలు అండ దండలు అందిస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు.

# ఆఖరి కౌన్సిల్ సమావేశంలో 39 అంశాలు ఆమోదం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)**

ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని బుధవారం ఇన్‌చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్ సమావేశం మందిరం నందు జరిగిన సమావేశానికి ఎక్స్ ఆఫీషియో సభ్యులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఒంగోలు నగరం కార్పొరేషన్‌గా అవతరించిన తర్వాత మొట్ట మొదటిగా ఎన్నికైన కౌన్సిల్ ఈ నెల 17వ తేదీన ముగియనున్న నేపథ్యంలో జరిగిన చివరి సమావేశంలో 41 అంశాలను సమావేశం నందు ప్రతిపాదించగా ఒకటి రెండు మినహా మిగిలిన తీర్మానాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గడిచిన కాలంలో ప్రజల సంక్షేమం కోసం కౌన్సిల్ సభ్యులు పనిచేశారని ఇంచార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ అన్నారు. కరోనా, మొంథా తుఫాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు. రానున్న రెండేళ్లలో ఒంగోలు నగరం మహానగరానికి ధీటుగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ ఏసయ్య, శానిటేషన్ సూపర్వైజర్ పిచ్చయ్య, మెడికల్ అధికారి వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.





# ఇన్చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణను సత్కరించిన ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)**

ఒంగోలు నగర కార్పొరేషన్ అవతరించిన తర్వాత మొట్టమొదటిగా ఎన్నికైన కౌన్సిల్ ఈ నెల 17 తేదీతో ముగిస్తుండడంతో, చివరి కౌన్సిల్ కావడంతో బుధవారం కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత బుధవారం ఇంచార్జ్ మేయర్ గా ఉన్న వేమూరి సూర్యనారాయణ ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సన్మానించారు. అలాగే గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు తాత ప్రసాద్, పేర్ల రమేష్, పప్పు శ్రీనివాసరావు, శాండిల్య, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, తదితర కార్పొరేటర్లు సన్మానించారు. సహకరించిన ప్రతి ఒక్కరికి వేమూరి సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.





# శుక్రవారం మండంలో విద్యుత్ కోత

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 11)**

శుక్రవారం మండలంలోని 33/11కెవి ఉలవపాడు సబ్ స్టేషన్ కు సంబంధించిన 11కెవి ఉలవపాడు ఫీడర్ మరమ్మతు నిమిత్తం ఉలవపాడు, కొల్లూరుపాడు గ్రామపంచాయతీ, దాని పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని సింగరాయకొండ డిఈఈ ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## యానాది కుటుంబాలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

### తహసిల్దార్‌కు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వినతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 11)

కనిగిరి పట్టణానికి సమీపంలో ఉన్న జగనన్న కాలనీ పరిసర ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది కుటుంబాలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం తహసిల్దార్ జయలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జగనన్న కాలనీ ఉత్తర భాగంలో సుమారు 50 కుటుంబాలకు చెందిన యానాది గిరిజనులు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. కొండ ప్రాంతంలో ఇల్లు లేక, ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులతో చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న కాలనీలో ఇప్పటికే సుమారు 1250 మందికి ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేసినప్పటికీ ఇంకా సుమారు 300 స్థలాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు అన్నీ నిరుపేదలే కావడంతో ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు పొందేందుకు అర్హులని చెప్పారు. కావున వెంటనే అర్హులను గుర్తించి జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలను వారికి మంజూరు చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ జయలక్ష్మిని అబ్దుల్ గఫార్ విజ్ఞప్తి చేశారు.

## మురికినీటిలో మగ్గుతున్న పూసలబజారు

### డ్రైనేజీ సమస్యకు పరిష్కారం ఎప్పుడు?





(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 11)

కంభం పట్టణంలోని పూసలబజారుకి వెళ్లే మార్గంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారింది. వీధుల్లో డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికినీటి మధ్యనే ప్రజలు జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. రోజువారీ పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు కూడా మురికినీటిలోనే నడుచుకుంటూ ప్రయాణం చేయాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో మురికినీరు రోడ్లపైకి వచ్చి నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన వ్యాపిస్తూ పరిసరాల్లో అసహ్యకర పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వారు చెబుతున్నారు.

ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణమే స్పందించి పూసలబజారు ప్రాంతంలో నిలిచిపోయిన డ్రైనేజీ నీటిని తొలగించి శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పథకాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల నాడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలకు కట్టుబడి చిత్తశుద్ధితో అమలు చేయాలని ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.



వ్యవసాయ కార్మిక సంఘం కందుకూరు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం దువ్వూరి జాన్ అధ్యక్షతన బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన మాట ప్రకారం పథకాలన్నీ అమలు చేయడంలో చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న ఆడబిడ్డ పథకం అమలు కాలేదని విమర్శించారు. లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి ఏడాది మెగా డీఎస్సీ ఇస్తామని ఉద్యోగాలు వచ్చేలోపు నిరుద్యోగులందరికీ భృతి కల్పిస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఏడాదికి మూడు సిలిండర్లు అన్న మాట ఎటు పోయిందోనని ఎద్దేవా చేశారు. నేడు యుద్ధం పేరుతో కేంద్రం గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ 60, వాణిజ్య అవసరాల సిలిండర్ ధర 115 రూపాయలకు పెంచి ప్రజల మీద భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం అన్నమాట సంపూర్ణంగా అమలులోకి రాలేదని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లాలో 769 పంచాయతీలు ఉండగా సగం పంచాయతీలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని, మరి ఆ గ్రామాల్లో ఉన్న మహిళలకు ఏ విధంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సౌకర్యం పెంచాలని నివాస ప్రాంతాలన్నిటికీ బస్సు ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్నీ నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి పేద కుటుంబానికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున లక్షలాది ఇంటి స్థలాలు, పక్కా గృహాలు నిర్మిస్తామన్నమాట ఇంతవరకు అడుగు ముందుకు పడలేదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో జగనన్న కాలనీల పేరుతో ఇచ్చిన లేఔట్లలో మౌలిక వసతులు లేకపోవడం, నిర్మాణ వ్యయం విపరీతంగా పెరగటంతో పేదలు ఇంటి నిర్మాణాలు చేపట్టలేకపోయారని ఫలితంగా అక్కడ కంపచెట్లు మొలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పేదలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధితో హామీలు అమలు చేయకపోగా, రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా మతం చుట్టూ, గుడి చుట్టూ లడ్డు చుట్టూ రాజకీయాల నడుపుతున్నారని, ఇది లౌకిక సాంప్రదాయాలతో కూడిన మన రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. మతతత్వ రాజకీయాలు కట్టిపెట్టి ఇచ్చిన వాగ్దానాల అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు గంటెనపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ఎ గౌస్ బాషా, జివిబి కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మిట్టనోసల సుభాను, డి మాలకొండ రాయుడు, పొందూరి కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో దుర్గంధం వెదజల్లుతున్న మురికి కాలువలు

### - బెంబేలెత్తుతున్న ప్రజలు -పట్టించుకోని అధికారులు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 11)

సీజనల్‌గా వచ్చే వ్యాధులతో ప్రజారోగ్యం దెబ్బ తినకుండా ఉండాలని కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిపాలన కొనసాగిస్తుంది. అయితే ఈ మండలంలో మాత్రం ఇందుకు భిన్నంగా గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పటికే మండల ప్రజలు అనేక రకాల వ్యాధులతో భయాందోళనకు గురవుతున్నారన్న విషయం పాఠకులకు విధితమే. ప్రస్తుతం మండలంలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీలో దుర్గంధంతో మురికి కాలువలు ప్రజలకు దర్శనమిస్తున్నాయి. ఎన్ని సార్లు ప్రజా ప్రతినిధులకు, సంబంధిత గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులకు పదే పదే చెప్పిన పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురయ్యారని స్థానిక గ్రామస్తుడు ఎస్‌కె నాగూర్ మీరావలి పాత్రికేయులకు తెలిపారు. అంతే కాక ఏప్రిల్, మాసం నుండి స్పెషల్ అధికారుల పరిపాలన మరల స్థానిక ఎన్నికల వరకు కొనసాగడం జరుగుతుందిని అన్నారు. ఇప్పుడే సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వారు, ఆ తర్వాత గ్రామాభివృద్ధి గురించి పట్టించుకుంటారా అనే సందేహంతో ముందుగానే ఫోన్, ద్వారా జిల్లా స్థాయి అధికారులకు తెలపడం జరిగిందన్నారు. ఇలాంటి సమస్యల పై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వెంటనే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు మండల, గ్రామ స్థాయి అధికారుల పై తగిన చర్యలు చేపట్టాలని అలా చేయని ఎడల గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించడంతో దుర్గంధంతో మురికి కాలువలలో దోమలు స్వైర విహారం చేస్తాయని అన్నారు. దీంతో గ్రామంలోని ప్రజలు, పిల్లలు దోమ కాటుకు గురై డెంగు, మలేరియా, జలుబు, దగ్గు, బోదకాలు, తదితర విషజ్వరాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉంటాయని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించే గ్రామాలలోని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఎస్ కె నాగూర్ మీరావలి, గ్రామ ప్రజలు కోరుతున్నారు.







# శ్రీనివాస హాస్పిటల్స్ స్ట్రెచర్లు వితరణ

### ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించిన జిజిహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

జిజిహెచ్‌కు రూ.50 వేలు విలువ చేసే స్ట్రెచర్‌లను ఒంగోలుకు చెందిన శ్రీనివాస హాస్పిటల్ యాజమాన్యం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపెరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ ఇటీవల పెద్ద సంఖ్యలో వీల్ చైర్స్ బహుకరణ జరుగుతుందన్నారు. మరింత మంది ఈ స్ఫూర్తి తో జిజిహెచ్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పడాలని ఆయన కోరారు. అనంతరం శ్రీనివాస హాస్పిటల్ యాజమాన్యాన్ని జిజిహెచ్ సూపెరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య ప్రత్యేకంగా అభినందించారు.

# ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన మహోత్సవ వేడుకలు

## ఇష్టపడి చదవండి....మంచి భవిష్యత్తును నిర్మించుకోండి
## విద్యార్థులకు పిలుపునిచ్చిన ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 11)**
మీ తల్లితండ్రులు ఎంతో కష్టపడి మిమ్మలను చదివిస్తున్నారు, మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా కష్టపడి గాకుండా ఇష్టపడి చదవండి.. మంచి భవిష్యత్తును నిర్మించుకోండి అంటూ ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏపీయుడబ్లూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు విద్యార్థులకు ఉద్బోధించారు. ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్లోబల్ మహోత్సవాలు తొలిరోజు బుధవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కేరింతల మధ్య ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐవి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశ చాల కీలకమైనదన్నారు. 25 సంవత్సరాలలోపు కష్టపడి చదివితే జీవితాంతం సుఖ సంతోషాలతో గడపవచ్చన్నారు. రోజు, రోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభా పాటవాలను నిరూపించుకుంటూ సమాజంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటున్నారన్నారు. గత రెండున్నర దశాబ్దాల కాలంలో ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, వారి తల్లితండ్రుల ప్రోత్సాహంతో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుందని ఆయన గుర్తు చేశారు.




బ్యాడ్మింటన్ లో సానియా మీర్జా, పీవీ సింధు, దేశంలో మొదటి ఐపిఎస్ అధికారి కిరణ్ బేడీ తదితర మహిళామణులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యా, మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగుతున్న సంస్థ ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల అని అన్నారు. సభ అనంతరం కళాశాలలో విద్యార్థుల మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలను ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు బ్యాట్ పట్టి ప్రారంభించారు. తొలుత ఆహుతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ వేదికపైకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, ఐజెయు మాజీ సభ్యులు జివిఎల్ నరసింహారావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మూల అల్లూరిరెడ్డి, యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీ బంకా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఘనంగా నిర్వహించిన 5 రోజుల జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్

### భవిష్యత్ సాంకేతికత పై పట్టు
### నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులకు శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 11)**
స్థానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏపిఎస్-ఎస్‌డిసి, ఏస్ లైన్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో 5 రోజుల పాటు నిర్వహించిన జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్ బుధవారం అత్యంత ఉత్సాహంగా ముగిసింది. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చుట్టూ తిరుగుతోందని, విద్యార్థులు కేవలం వినియోగదారులుగా కాకుండా సృష్టికర్తలుగా మారాలని పిలుపునిచ్చారు. చాట్ జిపిటి వంటి టూల్స్‌ను కేవలం ప్రశ్నలు అడగడానికే కాకుండా, సరైన ప్రాంప్ట్స్ ద్వారా సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుని కోడింగ్, కంటెంట్ క్రియేషన్, డేటా అనాలిసిస్‌లో వేగాన్ని పెంచడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఏఐ మోడల్స్ నుండి ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టే ప్రాంప్ట్ ఇంజనీరింగ్ మెళకువలను నేర్చుకున్నారన్నారు. శిక్షకురాలు బి తేజశ్రీ నేతృత్వంలో విద్యార్థులు స్వయంగా ఏఐ టూల్స్ ఉపయోగించి లైవ్ ప్రాజెక్ట్స్ రూపొందించారు.వైస్ ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఏ రంగనాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఏఐ పరిజ్ఞానం లేని ఇంజనీర్లకు మనుగడ కష్టమని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు.ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి రవి కుమార్ మాట్లాడుతూ కోడింగ్ రాయడంలో ఏఐ ఏ విధంగా సహాయపడుతుందో వివరించారు. ఏపిఎస్ఎస్‌డిసి స్పాక్ ఎం రమణారెడ్డి విద్యార్థులు ఈ నైపుణ్యాలతో గ్లోబల్ మార్కెట్‌లో అద్భుతమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా, భవిష్యత్ టెక్నాలజీ పై పూర్తి అవగాహన పెంచుకున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశీయ వస్తు తయారీ రంగంలో ఆధునిక కేంద్రాల ఏర్పాటు పై ఎంపి మాగుంట ప్రశ్న



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)**
దేశం, ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ ఉత్పాదక వస్తు రంగంలో అభివృద్ధి, పోటీతత్వం పెంపుదల పథకం క్రింద పనిచేయుచున్న, ప్రతిపాదించిన, మంజూరయిన అధునాతన సాధారణ ఇంజనీరింగ్ సౌకర్య కేంద్రాలు, పర్యవేక్షణ సామర్థ్యం, ప్రణాళికలు, నిధుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ సమాధానమిస్తూ దేశీయ ఉత్పాదక వస్తు రంగంలో అభివృద్ధి, పోటీతత్వం పెంపుదల పథకం క్రింద ప్రాజెక్టు అమలుచేసే సంస్థలు దేశంలోని ఏదేని పరిశ్రమ భాగస్వామ్యంతో కలసి ప్రతిపాదనలు సమర్పిస్తారని తెలిపారు. ఈ పథకం క్రింద దేశంలో అధునాతన ఇంజనీరింగ్ సౌకర్య ప్రధాన కేంద్రాలు 7 సెంటర్లు రూర్కీ, ఢిల్లీ, బెంగళూరు, పూణే, వారణాసి, కోయంబత్తూరు, చెన్నై పట్టణాలలో వున్నాయని తెలిపారు. సాధారణ ఇంజనీరింగ్ సౌకర్య కేంద్రాలు, పరీక్ష, ధృవీకరణ కేంద్రాలు మరియు వేగవంత పరికరాల కేంద్రాలు దేశం మొత్తంలో 18 వుండగా, ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నంలో ఒక కేంద్రం వున్నదని తెలిపారు. ఈ పథకం క్రింద 2021-22లో రూ.29.00 కోట్లు కేటాయించగా రూ.28.93 కోట్లు ఖర్చయిందని, 2022-23లో రూ.199.60 కోట్లు కేటాయించగా రూ.199.24 ఖర్చయిందని, 2023-24 లో రూ.87.20 కోట్లు కేటాయించగా రూ.83.34 ఖర్చయిందని, 2024-25లో రూ.184.00 కోట్లు కేటాయించగా రూ.171.63 కోట్లు ఖర్చయిందని, 2025-26లో (3-3-2026) రూ.120 కోట్లు కేటాయించగా రూ.107.67 కోట్లు ఖర్చయిందని కేంద్ర మంత్రి తెలియజేసారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, మార్చి 11)**
అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే ప్రతిఘటించాలి అని ఇంకొల్లు సీఐ రమణయ్య తెలిపారు. బుధవారం మండలంలోని లక్ష్మి ప్రియాంక ఫంక్షన్ హాల్ నందు ఇంకోల్లు సిఐ రమణయ్య ఆధ్వర్యంలో ఎస్ఐలు సురేష్, హరిబాబులు వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థిని, విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు అధికారులు విద్యార్థినులకు ఆపద సమయంలో గట్టిగా అరచి తప్పించుకునే విధానం, భయపడకుండా ఉపాధ్యాయులకు, పోలీసులకు ఏవిధంగా సమాచారం అందించి సహాయం తీసుకోవాల్లో అవగాహన కల్పించారు.అలాగే ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించటంతో పాటు సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయకూడదని వీడియోల ద్వారా ప్రదర్శించి వివరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే విద్యార్థులు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు సీఐ రమణయ్య, ఎస్ఐ సురేష్, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ హరిబాబు, కానిస్టేబుల్ సుబ్బారావు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# తాత్కాలికంగా కమర్షియల్ సిలిండర్ల సరఫరా నిలిపివేత

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 11)**
యుద్ధం ప్రభావంతో గృహ వినియోగదారులకు సిలిండర్ల సరఫరా చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసినందున ఆయిల్ కంపెనీలు ప్రస్తుతం కమర్షియల్ సిలిండర్లు సరఫరా తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు వి సాయి రాజేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలోనే వాటి సరఫరా కూడా పునరుద్ధరించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బుకింగ్ చేసిన రెండు మూడు రోజుల్లోనే ప్రతి ఒక్కరికీ డెలివరీ చేయగలుగుతున్నామన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో వినియోగదారులు మొబైల్ ఓటిపి నెంబర్ ఖచ్చితంగా మీ డెలివరీ బాయ్‌కు చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈకేవైసీ లేని కస్టమర్స్ మీ డెలివరీ బాయ్ వద్ద కానీ ఆఫీస్ వద్ద కానీ ఉచితంగా ఈకేవైసీపీ చేసుకోవచ్చన్నారు. ఆయిల్ కంపెనీ ఆదేశానుసారం ఓటిపి, ఈకేవైసీపీ ఖచ్చితంగా ఉండాలన్నారు. ఇవి లేకుండా సిలిండర్ డెలివరీ చేయడం కుదరదన్నారు. గ్యాస్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని విన్నవించారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను అనుసరించి ఆందోళన చెంది సిలిండర్ అవసరం లేకున్నా బుకింగ్ చేయడం వలన మాత్రమే డెలివరీ లేట్ అవుతుంది కానీ సరఫరాలో తగ్గుదల లేదన్నారు. ఓటిపి, ఈకేవైసీపీ ఇవి రెండూ అందుబాటులో ఉన్న కస్టమర్స్ కి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్టాక్ అందుబాటుని బట్టి రెండు మూడు రోజుల్లోనే డెలివరీ చేయగలమని తెలిపారు.

# 20 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 11)**
మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొనకనమిట్ల మండలంలోని వెలిగండ్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో పారి శివమణి, పారి శ్రీను, పల్లె పోగు నవీన్, పారి చింటూ, పారి వెంకట్రావు, పారి కిషోర్ బాబు, పెరికే రాజబాబు, పెరికి వెంకటేష్, పారి కిట్టయ్య, పారి రోజాబాబు, పారి సమేలు, పారి టాగూర్, పెరికి కోటేశ్వరరావు, పారి, బాబు, పెరికి పాలయ్య, పెరికే సాల్మన్, తదితర కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన, మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారం అవాస్తవం

### బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 11)

రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత ఏర్పడిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా కొన్ని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, కాంగ్రెస్ వంటి పార్టీలు కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఈ విధమైన అపోహలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని ఆయన కోరారు. గల్ఫ్ యుద్ధం కారణంగా భారత్ లో గ్యాస్ ఇబ్బందులు తలెత్తుతాయని గ్రహించి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుందని ఆయన అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ అవసరాలకు మించి ఇంధన నిల్వలను సమకూర్చిందని, అవసరమైనప్పుడు ఉపయోగించుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా సిద్ధంగా ఉంచిందని ఆయన తెలిపారు. దేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## 16 నుంచి పశువులకు వ్యాక్సినేషన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆమె ఆవిష్కరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 6 లక్షలకు పైగా పశువులకు ఈ వ్యాక్సిన్ వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 11)

మండలంలోని భీమవరం పంచాయితీ ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం2లో సిడిపిఓ మాధవి లతా ఆదేశాల మేరకు సూపర్వైజర్ కె రమాదేవి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలలో (మిషన్ శక్తి) భాగంగా బుధవారం మహిళలకు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు లోపు మహిళలకు ఆటల పోటీలు, క్విజ్ పోటీలు జరిపి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడి కార్యకర్తలు కామాక్షి, ప్రేమ కుమారి, గోవిందమ్మ, పద్మావతి, బాలింతలు, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు, ఉద్యోగులతో కలసి ఉద్యమించాలి

## మాజీ ఎమ్మెల్సీ వి బాలసుబ్రమణ్యం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

పెన్షనర్లు, ఉద్యోగులతో కలిసి ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్సీ వి బాలసుబ్రహ్మణ్యం కోరారు. బుధవారం స్థానిక ఎన్జీఓ హోం నందు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి శేషయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల జిల్లా సర్వసభ్య సమావేశాన్ని బుధవారం శాసనమండలి మాజీ సభ్యులు వి బాలసుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లాలోని ఆయా సబ్ ట్రెజరీల పరిధిలోని పెన్షనర్లు విరివిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు అనేకం అపరిష్కృతంగా ఉన్నాయని వీటిలో ముఖ్యంగా సిపిఎస్ పెన్షనర్లు కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఎన్నో పోరాటాల ఉద్యమాల ఫలితంగా పెన్షన్ సాధించుకోవడం జరిగిందని పెన్షన్ అనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కుని వాటిని అరికట్టటానికి ఏ ప్రభుత్వానికి అధికారం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు కూడా ఆయన ఉటంకించారు. అయినప్పటికీ పాలకవర్గాలు నిస్సిగ్గుగా, నిర్భీతిగా ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోగా వాటిని మరింత జటిలం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇందుకు ఉదాహరణగా కేంద్ర ప్రభుత్వం గత మార్చిలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో దొంగతనంగా దొంగ చాటుగా పెన్షన్ సవరణ బిల్లును తయారు చేసిందని ఈ బిల్లు అమల్లోకి గనక వస్తే 01-01- 26 నుండి కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్ పెరగదని, డిఆర్‌లు, పిఆర్‌సిలు కూడా వర్తింపవు అని ఆయన తెలియజేశారు. అయితే ఉద్యోగులు పెన్షనర్లలో ఉన్నటువంటి అసంతృప్తిని ప్రజా ప్రతినిధులు ఉద్యోగులలో అసంతృప్తిని పరిగణలో తీసుకొని ప్రస్తుతానికి బిల్లును ప్రక్కన పెట్టినట్లుగా తెలుస్తోందని ఆయన తెలియజేశారు. అయినప్పటికీ ఈ పెన్షన్ సవరణ బిల్లు ప్రమాదం మాత్రం పొంచి ఉన్నదని ఏ రోజుకైనా ఆ బిల్లు అమల్లోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉన్నదని వి.వి బాలసుబ్రమణ్యం తెలియజేశారు. సంఘ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షన్లు పెన్షన్‌దారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వారికి కనీస పెన్షన్ కూడా పొందటం లేదని ఒక వెయ్యి రూపాయల నుండి 4000 రూపాయలు మాత్రమే పెన్షన్ లభిస్తోందని ఆయన తెలియజేశారు. ఎన్నోసార్లు తమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇతర సంఘాలతో కలుపుకొని కూడా ఈపీఎఫ్ పెన్షన్ దారుల సమస్యల పై ధర్నా కార్యక్రమాలు చేపట్టామని, కానీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదని ఆయన తెలియజేశారు. కమిటీల ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రూ.3వేలు కనీస పెన్షన్ ఇస్తారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాన్ని తమ సంఘం వ్యతిరేకిస్తోందన్నారు. ఈపీఎఫ్ పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.9వేలు మూల వేతనంగా డిఆర్‌తో కలిపి నిర్ణయించాలని, హయ్యర్ పెన్షన్‌ను అందరికీ వర్తింపజేయాలని, సీనియర్ సిటిజన్‌లకు రైల్వేలో 50% రాయితీని కల్పించాలని తన సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. తమ సంఘం స్వతంత్రంగా, ఇతర సంఘాలతో కలిపి అనేక మార్లు ఢిల్లీలో ధర్నాలు చేసిందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిఎస్ఎన్ఎల్ నాయకులు జి నాగేశ్వరరావు, పోస్టల్ నాయకులు పి పేరయ్య, యూనియన్ బ్యాంక్ పెన్షనర్ల సంఘం నాయకులు ఎంవి రత్నంలు ప్రసంగించారు. సమావేశాన్ని ఉద్దేశించి సంఘ గౌరవాధ్యక్షులు ఏవీ పుల్లారావు, జిల్లా శాఖ అధ్యక్షుడు జి శేషయ్య ఉపన్యసించారు. సంఘ గౌరవాధ్యక్షులు రాబిన్ రవికుమార్, గౌరవాధ్యక్షులు టివిఆర్ సుబ్బారావు ఈపీఎఫ్ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సంఘ జిల్లాశాఖ కోశాధికారి బివి రావు పలు తీర్మానాలని ప్రవేశపెట్టారు. ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హోమాన్ని వెంటనే విరమించి శాంతిని కాపాడటానికి భారత ప్రపంచ ప్రజానీకం నడుం కట్టాలని యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ పూర్వ ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం సంఘ కార్యకలాపాల పై ఆర్థిక నివేదికను ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు ప్రవేశపెట్టారు. సభ్యులు అందరూ చర్చల్లో పాల్గొన్నారు. నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు, ఏపిఆర్‌పిఏ గౌరవాధ్యక్షుడు ఏవీ పుల్లారావు ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ, ఒంగోలు ట్రెజరీ కమిటీ ఎన్నుకోబడింది. జిల్లాశాఖ నూతన అధ్యక్షులుగా తిరిగి జి శేషయ్య, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రాంబాబు, గౌరవాధ్యక్షులుగా ఏవి పుల్లారావు, రాబిన్ రవికుమార్, గౌరవ సలహాదారులుగా జి పిచ్చయ్య, పి పేరయ్య, కోశాధికారిగా బీవీ రావు, ఉపాధ్యక్షులు డి వీరాంజనేయులు, ఎస్ నరసింహారావు, కే సుబ్బారావు, ఎం యల్లమందారెడ్డి, కే సంజీవరావు, ఏ కృష్ణకుమారి కార్యదర్శులుగా కే దేవదానం, పీవీ సుబ్బయ్య, పీ మీనా కుమారి, ఎన్ వీరాస్వామి, జి సంజీవరావు, ఎల్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులుగా వి గురువారెడ్డి, సిపి చంద్రశేఖరరావు, ఏ రాఘవులు, పి శేషారావు, ఎం నరసింహారావు, యండి యాసిన్, ఎస్ ఈశ్వరయ్య, దామా శ్రీనివాసులు, జి నర్సయ్య, వెంకట్రావు తదితరులతో జిల్లా కమిటీని సమావేశం ఎన్నుకుంది. టీవీఆర్ సుబ్బారావు గౌరవాధ్యక్షులుగా, సిహెచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షులుగా, చుంచు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా శ్రీ సింగరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కే నారాయణ, డి వెంకటేశ్వర్లు, పి హనుమంతరావు, బి వెంకట్రావు ,ఎం శ్రీనివాసరావు, పి కోటేశ్వరరావు, కే రమాదేవి, కార్యదర్శులు బి హరినాథ్, ఎస్వి శేషయ్య, జి సూర్యనారాయణరావు, బి మోహన్‌రావు, ఎం కోటిలింగం, డి పిచ్చిరెడ్డి, ఎం ఆనందరావు, ఎస్ సీతాలక్ష్మి, కమిటీ సభ్యులుగా వై రామారావు, ఎం కొండారెడ్డి ,ఎం కోటేశ్వరరావుతో నూతన ఒంగోలు సబ్ ట్రెజరీ కమిటీని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.



# ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల సందర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలను డాక్టర్ వైఎస్సార్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశమై పలు ముఖ్య సూచనలు చేశారు. వైద్య విద్యలో పరిశోధన, ప్రజారోగ్యం మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో పరిశోధనకు అత్యంత ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సుమారు రూ.10 కోట్ల వరకు పరిశోధనలకు ఖర్చు చేస్తూలిలి కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ఇతర అధ్యాపకులు విద్యార్థులను పరిశోధన వైపు మరింతగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజారోగ్య రంగంలో పరిశోధనలను విస్తరించేందుకు సింగపూర్ యూనివర్సిటీ, గేట్స్ ఫౌండేషన్ వంటి అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో విద్యతో పాటు క్రీడలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలను ఎదుర్కొనకుండా ఉండేందుకు సైకియాట్రీ విభాగం ద్వారా సరైన కౌన్సెలింగ్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసుపాదం అధ్యక్షత వహించగా విభాగాధిపతి డాక్టర్ చంద్రకళ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, డిప్యూటీ సూపరెంటెండెంట్ నామినేని కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com